# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 26-12-2025** **సమయం : 3.00 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **శాస్త్ర,సాంకేతిక రంగాల్లో భారత్ పురోగతి సాధిస్తోందన్న కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్.**
2. **ప్రాచీన కాలం నుంచే భారతదేశం గొప్ప విజ్ఞానాన్ని కలిగిన దేశంగా విలసిల్లిందని పేర్కొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**
3. **మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి.**
4. **ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.**
5. **రాష్ట్రంలో ఈ రోజు జరిగిన వేర్వేరు రహదారి ప్రమాదాల్లో ఏడుగురు మృతి.**

==========================

తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న "భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం" కార్యక్రమాన్ని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ ప్రారంభించారు. అనంతరం కేంద్రమంత్రి జితేంద్రసింగ్ మాట్లాడుతూ, శాస్త్ర,సాంకేతిక రంగాల్లో భారత్ పురోగతి సాధిస్తోందన్నారు. చంద్రయాన్ ప్రయోగం స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రపంచానికి తెలియజెప్పిందని కేంద్ర మంత్రి పేర్కొంటూ,

వాయిస్ .. 30 సెకన్లు

ఈ నెల 29 వరకు జరిగే ఈ జాతీయ సమ్మేళనంలో దేశ వ్యాప్తంగా వెయ్యిమందికిపైగా శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా పురాతన శాస్త్ర విజ్ఞానాన్ని ఆధునిక అవసరాలకు తగినట్లుగా వినియోగించుకునేలా సదస్సులో వివిధ విభాగాలకు సంబంధించి చర్చలు జరగనున్నాయని నిర్వహకులు తెలిపారు.

--------------------------

ప్రాచీన కాలం నుంచే భారతదేశం గొప్ప విజ్ఞానాన్ని కలిగిన దేశంగా విలసిల్లిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తిరుపతిలో జరుగుతున్న "భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం"లో ముఖ్యమంత్రి

ఈరోజు పాల్గొని మాట్లాడుతూ, భారతీయత గురించి చర్చించుకోవడానికి భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం మంచి వేదిక అని తెలిపారు. వివిధ కీలక రంగాల్లో నైపుణ్యం సాధించిన నిపుణులు భారత్ సొంతమని తెలిపారు. ఎన్నో వేల ఏళ్ల క్రితమే పట్టణ ప్రణాళిక అనే అంశాన్ని హరప్పా నాగరికత తెలియజేసిందని చంద్రబాబు నాయుడు వివరిస్తూ,

వాయిస్ .. 25 సెకన్లు

ఈ కార్యక్రమం అనంతరం తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని అధికారులు తెలిపారు.

---------------------------

వైద్యారోగ్య రంగంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం పీపీపీ విధానాన్ని మూడేళ్లలో చేపట్టే ప్రణాళికలను రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సూచించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జెపి నడ్డా రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు లేఖను రాశారు. వైద్యారోగ్య రంగంలో పిపిపి విధానాన్ని అనుసరించాల్సిన ఆవశ్యకతను కేంద్ర మంత్రి వివరించారు. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్-విజియఫ్ పథకం కింద వైద్య కళాశాలల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 60 శాతం సహాయం అందుతుందని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ విధానం ద్వారా జవాబుదారితనంతో పాటు పారదర్శకత మెరుగుపడుందని, నాణ్యతతో కూడిన వేగవంతమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని కేంద్ర మంత్రి ఆ లేఖలో పేర్కొన్నారు.

---------------------------

మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా తూర్పునాయుడుపాలెంలో ప్రధానమంత్రి మత్స్య యోజన పథకం కింద మత్స్యకారులకు వలలను ఈరోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మత్స్యకారులకు 2లక్షల రూపాయల విలువైన వలలను అందించడం జరిగిందన్నారు. త్వరలోనే మత్స్యకారులకు బోట్లు, ఇంజన్లు కూడా అందజేయనున్నామని ఆయన పేర్కొంటూ,

వాయిస్..30 సెకన్లు

---------------------------

ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలోని క్యాంపు కార్యాలయంలో నిన్న ప్రజల నుంచి మంత్రి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్జీల ద్వారా వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. న్యాయ పరమైన సమస్యల విషయంలో అధికారులతో అక్కడిక్కడే మాట్లాడి పరిష్కరించడం జరుగుతోందన్నారు.

---------------------------

యువత క్రీడల పట్ల దృష్టి సారించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం పెంపొందుతుందని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి పేర్కొంటూ,

వాయిస్..30 సెకన్లు

---------------------------

తీవ్ర అనారోగ్య సమస్యలతో ఉన్న 5 ఏళ్లలోపు చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో మహిళ, శిశు అభివృద్ధి శాఖ అధికారులతో కలెక్టర్ ఈరోజు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 5 ఏళ్లలోపు వయసుగల పిల్లలతో పాటు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలలో ఎటువంటి జాప్యం లేకుండా అమలు చేయాలని సూచించారు. అనారోగ్య సమస్యలకు సంబంధించి అందిస్తున్న సేవలను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

---------------------------

రాష్ట్రంలో ఈ రోజు జరిగిన వేర్వేరు రహదారి ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల- బత్తలూరు వద్ద తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో తిరుపతి నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సును ఢీకొట్టడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. అలాగే గుంటూరు జిల్లా నల్లపాడులోని అంకిరెడ్డిపాలెం సమీపంలో జాతీయ రహదారిపై ఈ తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కారును ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందగా.. మరో ముగ్గురు గాయపడ్డారని పోలీసు అధికారులు తెలిపారు.

---------------------------

స్వాతంత్ర్య సమరయోధుడు ఉద్దమ్ సింగ్ జయంతిని ఈరోజు జరుపుకుంటున్నాం. 1899 డిసెంబర్ 26న పంజాబ్లో జన్మించిన ఉద్దమ్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం విశేషంగా కృషి చేశారు. జలియన్ వాలా భాగ్ దురంతానికి కారణమైన ఆంగ్ల అధికారి జనరల్ డయ్యర్‌పై గుళ్ళవర్షం కురిపించి ప్రతీకారం తీర్చుకున్న స్వాతంత్ర్య సమరయోధుడు ఉద్దమ్ సింగ్ త్యాగానికి, దేశభక్తికీ ప్రతీక. ఉద్దమ్ సింగ్ జయంతి సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను ప్రజలు స్మరించుకుంటున్నారు.

=====================